# వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్

**Module -2**

**Marketing costs and margins, Marketing Finance, Marketing Structure of Major agricultural commodities, food grains, Rice and Maize Cash, Crops, Cotton,Oil Seeds, Vegetables and Fruits, Milk, Meat and Pultry Products.**

**ESSAY QUESTIONS &ANSWERS.**

**ప్ర. 1. వ్యవసాయ మార్కెటింగ్ విత్తంపై ఒక వ్యాసం వ్రాయుము.**

వ్యవసాయమే ప్రధాన ఆర్థిక కార్యకలాపముగానున్న మరియు సన్నకారు రైతులు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న రైతుల ఎక్కువ సంఖ్యలో నున్న భారతదేశంలో వ్యవసాయరంగం ప్రగతి - పరపతి సౌకర్యాలపై ఆధారపడి ఉన్నది అనుటలో ఏ మాత్రం సందేహం లేదు. సాధారణంగా మార్కెట్ రుణాలు రెండు రకాలుగా లభిస్తాయి. అవి -

(1) సంస్థాగతం కాని పరపతి మార్గాలు.

*(2) సంస్థాగతం అయిన పరపతి మార్గాలు.*

***1. సంస్థాగతం కాని పరపతి మార్గాలు (Non-institutional credit sources) :***

వడ్డీ వ్యాపారులు, బంధువులు, స్నేహితులు, వర్తకులు, కమీషన్ ఏజంట్లు, భూస్వాములు, ధనిక రైతులు, మొ||న వారు ఇందులో ఉండరు.

**(a) వడ్డీ వ్యాపారులు :** ప్రైవేటు మార్కెటింగ్ విత్తంలో వడ్డీ వ్యాపారుల పాత్ర ఎంతో ముఖ్యమైనవి. గ్రామీణ ప్రాంతాలలో కొందరు వడ్డీ వ్యాపారులను ప్రధాన వృత్తిగాను మరికొందరు ఉపవృత్తిగాను నిర్వహిస్తూ ఉందురు. వీరి రుణ విధానం చాలా సులభంగాను ఎటువంటి నిబంధనలు కాకుండాను కొన్ని సందర్భాలలో హమీలేకుండా గాని ప్రామిసరీనోట్ల ఆధారంగాను ఉండును. వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలకు కూడా రుణాలనిచ్చుచూ రుణం తీర్చలేని వారి భూములను ఇతర ఆస్తులనుని స్వాధీనం చేసుకుందురు. మొత్తం వ్యవసాయ పరిపతిలో వడ్డీ వ్యాపారుల వాట 1961 - 62 దాదాపు 50% ఉండగా అది 1981 నాటికి 15.7% తగ్గిపోయినది. దీనికి కారణం సంస్థాగత పరగతి సదుపాయాల విస్తరణ మరియు వడ్డీ వ్యాపారుల అక్రమ చర్యలను అదుపు చేయుటకు ప్రభుత్వం అనేక చట్టపరమైన చర్యలు తీసుకొనుటయే.

**(b) బంధువులు మరియు స్నేహితులు :** వ్యవసాయదారులు తమకు కావలసిన ఋణాలను బంధువుల నుండి మరియు స్నేహితుల నుండి తీసుకుందురు. వీరు తక్కువ వడ్డీకి లేదా అసలు వడ్డీ లేకుండా గాని రవ్యమును ఇచ్చినప్పటికి ఖచ్చితంగా ఇస్తారనే నమ్మకం లేదు. అందువలన వీరి పై అదారపడుట మంచిది కాదు. మొత్తం వ్యవసాయ పరపతిలో వీరివాటా 1951లో 14.2% ఉండగా అది ప్రస్తుతం 8.7% తగ్గిపోయింది.

**(C) వ్యాపారులు మరియు కమీషన్ ఏజెంట్లు :** వ్యవసాయదారుల పంట చేతికి రావటానికి ముందుగా ఉత్పాదక కార్యకలాపాల కోసం వ్యాపారస్తులు, కమీషన్ ఏజెంట్ల నుండి ఋణాలను తీసుకుందురు. ప్రధానంగా వాణిజ్య పంటలు పండించురైతులు వీరి నుండి రుణాలు తీసుకుందురు. వీరు ఎక్కువ వడ్డీరేటు వసూలు చేయటమే కాకుండా రైతులు తమ ఉత్పత్తులను వీరి ద్వారానే విక్రయించాలని ఒత్తిడి చేసేదరు. 1951 - 52 లో మొత్తం గ్రామీణ పరపతిలో వీరి వాటా 5.5% ఉండగా ప్రస్తుతం 3.2% తగ్గినది.

**(d) భూస్వాములు మరియు ధనిక రైతులు :** చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతివృత్తులవారు తమ ఆర్థిక అవసరాలు | తీర్చుకొనుటకు భూస్వాములు ధనిక రైతుల పై ఆధారపడుచుందురు. సంస్థాగతంకాని పరపతి మార్గాలలోని అన్ని లోపాలు దీనికి వర్తిస్తాయి. ఈ పరపతి ఆధారంలోని | ప్రధాన లోపం ఏదనగా తాము తీసుకున్న ఋణాలను రైతులు చెల్లించలేకపోయినచో | భూస్వాములు రైతుల భూములను తమ సొంతం చేసుకుందురు. మొత్తం గ్రామీణ పరపతిలో భూస్వాముల వాటా 1951 లో 3.3 % ఉండగా ప్రస్తుతం 8.8% పెరిగినది.

**2. సంస్థాగతమైన పరపతి మార్గాలు :**

సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ప్రభుత్వము, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, నాబార్డు, మొ॥ దీనిలో ఉన్నాయి.

**(a) సహకార బ్యాంకులు (Co-operative Banks) :** సంస్థాగత పరపతి మార్గాలలో ఇవి ముఖ్యమైనవి. రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక కణాలను ఇచ్చుటకై సహకార బ్యాంకులు ఏర్పాటైనవి. రైతులకు స్వల్పకాలిక వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్ రుణాలు అందించుటకు ప్రాథమిక సహకార పరపతి సంఘాలు దీర్ఘకాలిక ఋణాలందించుటకు భూమి అభివృద్ధి బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు ఏర్పాటు చేయబడినవి.

**(1) ప్రాథమిక సహకార పరపతి సంఘాలు (Primary co-operative credit Societies) :** రైతులను వడ్డీ వ్యాపారుల నుండి కాపాడుటకై 1904 సం||లో భారత సహకార పరపతి చట్టాలకు అనుగుణంగా, గ్రామస్థాయిలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేయబడినవి. గ్రామస్థాయిలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలలో కనీస సభ్యుల సంఖ్య 10. ప్రవేశము, వాటాలు, డిపాజిట్లు, రుణాల ద్వారా ఈ సంఘాలు నిధులను సమకూర్చుకుంటాయి. సభ్యులతో ఎన్నుకోబడిన కార్యనిర్వాహక సంఘం అధ్యక్షడు ప్రభుత్వంచే నియమించబడిన కార్యదర్శి సంఘం యొక్క కార్యకలాపాలు నిర్వహించెదరు. వ్యవసాయాలకు అవసరమగు పంట ఋణాలను ఈ సంఘాలు అందచేస్తాయి. ఋణాలను వ్యక్తిగత హామీపైగాని, భూములు, ఆస్తులు సెక్యూరిటీగా ఉంచుకొని గాని ఇతర సభ్యుల వ్యక్తిగత బాధ్యత పై గాని ఇచ్చుట జరుగును.

**(a) భూమి అభివృద్ధి బ్యాంకులు :** ఇవి రైతులకు దీర్ఘకాలిక రుణాలను ఇస్తాయి. రైతులు భూములను కుదువబెట్టుకొని వారికి దీర్ఘకాలిక పరపతిని అందిస్తాయి. భూమి అభివృద్ధి బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తాయి. బ్యాంకులు ఇచ్చు ఋణాల కాలవ్యవధి 15 నుండి 20 సం॥ వరకు ఉండును. భూ అభివృద్ధి కార్యకలాపాలు అయిన గొట్టపు బావుల నిర్మాణం, భూములను అభివృద్ధి చేయుట, ఖరీదైన వ్యవసాయ యంత్రాల కొనుగోలు వంటి కార్యక్రమాలకు వ్యవసాయదారులు ఋణాలు పొందెదరు.

**(b) వాణిజ్య బ్యాంకులు :** 1969లో వాణిజ్య బ్యాంకుల జాతీయకరణ జరిగిన తరువాత వీటి కార్యకలాపాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించుటయే కాకుండా రుణం విధానంలో కూడా చెప్పుకోదగిన మార్పు వచ్చినది. 1969 నుండి వాణిజ్య బ్యాంకులు, వ్యవసాయ రంగాన్ని ప్రాధాన్యత రంగంగా గుర్తించి రుణాలు సమకూర్చుతున్నాయి. గ్రామ దత్తత పథకం మరియు సేవా ప్రాంత పథకం ద్వారా వాణిజ్య బ్యాంకులు రైతుల పరపతి అవసరాలు తీరుస్తున్నాయి.

**(c ) ప్రభుత్వం - తక్కువ ఋణాలు :** ప్రభుత్వం కూడా రైతులకు పరపతిని అందించుచున్నవి. రైతులకు ప్రభుత్వం ఇచ్చుఋణాలను తక్కువ ఋణాలు అందురు. కరువులు, వరదలు, తుఫానులు, మొ॥ అత్యవసర పరిసితులలో ప్రభుత్వం ఈ విధమైన ఋణాలనిచ్చును. ఈ రుణాలపై ప్రభుత్వం 6% వడ్డీ వసూలు చేయును..

**d) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (Regional Rural Banks) :** చిన్న సన్నకారు రైతులు, గ్రామీణ చేతివృత్తుల వారు, వ్యవసాయ కార్మికులు, గ్రామ ప్రాంతాలలోని చిన్న వ్యాపారుల పరపతి అవసరాలు తీర్చుటకు ప్రభుత్వం 1975 October 2వ తేదీన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నెలకొల్పినది. ఇవి ఉత్పాదిక కార్యకలాపాల కోసం ఋణాలనిస్తాయి. ఈ బ్యాంకులిచ్చే పరపతిలో అధికమొత్తం వెనుకబడిన

వర్గాల వారికి కేటాయించెదరు. రైతులు తమ పరపతి అవసరాలను సంస్థాగత పరపతి మార్గాల ద్వారా తీర్చుకొనుట ఉత్తమం. వడ్డీరేటు తక్కువగానుండటమే కాక రైతుల పై ఋణాలు తీర్చమనే వత్తిడి ఉండదు. వివిధ కారణాలవలన రైతులు పంట నష్టపోయినచో వడ్డీ మినహాయింపు వంటి సౌకర్యాలు పొందవచ్చు.

### *ప్ర. 2. వ్యవసాయ మార్కెట్ విత్తం మూలాధారాలను వివరించండి.*

వ్యవసాయమే ప్రధాన ఆర్థిక కార్యకలాపముగానున్న మరియు సన్నకారు రైతులు, ఆర్థికంగా బలహీనంగానున్న రైతులు ఎక్కువ సంఖ్యలోనున్న భారతదేశంలో వ్యవసాయరంగం ప్రగతి పరపతి సౌకర్యాలపై ఎక్కువగా ఆధారపడి ఉన్నదనుటలో ఏమాత్రం సందేహం లేదు. . సాధారణంగా వ్యవసాయ ఋణాలు రెండు మార్గాల ద్వారా లభిస్తాయి. అవి :

(A) సంస్థాగతంకాని పరపతి మార్గాలు మరియు

(B) సంస్థాగతమైన పరపతి మార్గాలు.

### A. సంస్థాగతంకాని పరపతి మార్గాలు (Non-institutional credit sources) :

వడ్డీ వ్యాపారులు, బంధువులు, స్నేహితులు, వర్తకులు, కమిషన్ ఏజంట్లు, భూస్వాములు, ధనిక రైతులు మొ||న వారు దీనిలో ఉందురు.

**1. వడ్డీ వ్యాపారులు (Money Lenders) :** ప్రయివేటు వ్యవసాయ విత్తంలో వడ్డీ వ్యాపారుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. గ్రామీణ ప్రాంతాలలో కొందరు వడ్డీ వ్యాపారమును ప్రధాన వృత్తిగాను మరికొందరు ఉప వృత్తిగాను నిర్వహిస్తూ ఉందురు. వీరి ఋణ విధానం చాలా సులభంగాను, ఎటువంటి నిబంధనలు లేకుండాను, కొన్ని సందర్భాలలో హామీ లేకుండాగానీ, ప్రామిసరీనోట్లు ఆధారంగాను ఉండును, వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలకు కూడా ఋణాలనిచ్చుచూ, ఋణాలను తీర్చలేని వారి భూములను, ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకొందురు. మొత్తం వ్యవసాయ పరపతిలో వడ్డీ వ్యాపారుల వాటా 1961-62లో దాదాపు 50 శాతం ఉండగా అది 1981 నాటికి 15.7 శాతానికి తగ్గిపోయినది. దీనికి కారణం సంస్థాగత పరపతి సదుపాయాల విస్తరణ మరియు వడ్డీ వ్యాపారుల అక్రమ చర్యలను అదుపు చేయుటకు ప్రభుత్వం అనేక చట్టపరమైన చర్యలను తీసుకొనుటయే. అయితే వడ్డీ వ్యాపారుల నుండి ఋణాలను పొందుట రైతులకు అంత శ్రేయస్కరం కాదు. కారణమేమంటే, వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేయుట, చక్రవడ్డీ వసూలు చేయుట, ఋణ మొత్తం కంటే ఎక్కువ మొత్తానికి ప్రామిసరీ నోటు వ్రాయించుకొనుట, రైతులు చెల్లించిన మొత్తాలకు రసీదు ఇవ్వకపోవుట, రైతులు తమ

ఉత్పత్తులను తమకే విక్రయించాలని వత్తిడి చేయుట, ఋణాలను తీర్చలేని వారి ఆస్తులను స్వాధీనం చేసుకొనుట, వారిచే వెట్టిచాకిరీ చేయించుకొనుట మొ||న పలు అక్రమాలకు పాల్పడదరు. అందువల్ల వడ్డీ వ్యాపారులు రైతులకిచ్చే ఆశ్రయాన్ని సాలెగూడు ఇచ్చే ఆశ్రయంతో పోల్చెదరు. సాలెగూడులో చిక్కుకున్న ఈగ, దోమలు ఊపిరాడక మరణించినట్లుగానే ఒకసారి వడ్డీ వ్యాపారి కబంధ హస్తాలలో చిక్కుకున్న రైతులు బికారులయ్యేదాకా బయటపడలేరనే నానుడి ప్రచారంలో నున్నది.

**2. బంధువులు మరియు స్నేహితులు (Relatives and Friends) :** వ్యవసాయదారులు తమకు కావలసిన ఋణాలను బంధువుల నుండి మరియు స్నేహితుల నుండి తీసుకొందురు. వీరు తక్కువ వడ్డీకి లేదా అసలు వడ్డి లేకుండాగానీ ద్రవ్యమును ఇచ్చినప్పటికీ ఖచ్చితంగా ఇస్తారనే నమ్మకం లేదు. అందువల్ల వీరిపైన ఆధారపడుట మంచిది కాదు. మొత్తం వ్యవసాయ పరపతిలో వీరి వాటా 1951లో 14.2శాతం ఉండగా 1981 నాటికి అది 8.7 శాతానికి తగ్గిపోయినది.

**3. వ్యాపారులు మరియు కమీషన్ ఏజంట్లు (Traders and Commission Agents) :** వ్యవసాయదారులు పంట చేతికి రావటానికి ముందుగా ఉత్పాదక కార్యకలాపాల కోసం వ్యాపారస్తులు, కమీషన్ ఏజంట్ల నుండి ఋణాలను తీసుకొందురు. ప్రధానంగా వాణిజ్య పంటలను పండించే రైతులు వీరి నుండి ఋణాలను తీసుకొందురు. వీరు ఎక్కువ వడ్డీరేటు వసూలు చేయుటయే గాకుండా రైతులు తమ ఉత్పత్తులను వీరి ద్వారానే విక్రయించాలని ఒత్తిడి చేసెదరు. 195152లో మొత్తం గ్రామీణ పరపతిలో వీరి వాటా 5.5 శాతం ఉండగా 1981లో అది 3.2 శాతానికి తగ్గిపోయినది.

**4. భూస్వాములు మరియు ధనిక రైతులు (Landlords and Rich Farmers) :** చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతి వృత్తులవారు తమ ఆర్థిక అవసరాలను తీర్చుకొనుటకు భూస్వాములు, ధనిక రైతులపై ఆధారపడుచుందురు. సంస్థాగతంకాని పరపతి మార్గాలలోని అన్ని లోపాలు దీనికి వర్తిస్తాయి. ఈ పరపతి ఆధారంలోని ప్రధాన లోపం ఏమిటనగా తాము తీసుకున్న ఋణాలను రైతులు చెల్లించలేకపోయినచో భూస్వాములు రైతుల భూములను తమ స్వంతం చేసుకొందురు. మొత్తం గ్రామీణ పరపతిలో భూస్వాముల వాటా 1951లో 3.3 శాతం ఉండగా అది 1981 నాటికి 8.8 శాతానికి పెరిగినది.

**B. సంస్థాగతమైన పరపతి మార్గాలు (Institutional credit sources) :**

సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ప్రభుత్వము, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, నాబార్డు మొ||వి దీనిలో ఉన్నాయి.

**1. సహకార బ్యాంకులు (Co-operative Banks) :** సంస్థాగత పరపతి మార్గాలలో ఇవి ముఖ్యమైనవి. రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలను ఇచ్చుటకై సహకార బ్యాంకులు ఏర్పాటైనవి. రైతులకు స్వల్పకాలిక ఋణాలు అందించడానికి ప్రాథమిక సహకార పరపతి సంఘాలు, దీర్ఘకాలిక ఋణాలందించుటకు భూమి అభివృద్ధి బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు ఏర్పాటు చేయబడినవి.

**(a) ప్రాథమిక సహకార పరపతి సంఘాలు (Primary Co-operative Credit Societies) :** రైతులను వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడుటకై 1904 సం||ములో భారత సహకార పరపతి చట్టాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేయబడినవి.

గ్రామస్థాయిలోని ప్రాథమిక సహకార పరపతి సంఘంలో కనీస సభ్యుల: 10. ప్రవేశము, వాటాలు, డిపాజిట్లు, రుణాల ద్వారా ఈ సంఘాలు నిధులను సమకూర్చు కొంటాయి. సభ్యులచే ఎన్నుకోబడిన కార్య నిర్వాహక సంఘం అధ్యక్షుడు, ప్రభుత్వంచే నియమించబడిన కార్యదర్శి సంఘం కార్యకలాపాలను నిర్వహించెదరు. వ్యవసాయానికి అవసరమైన స్వల్పకాలిక ఋణాలను/ పంట ఋణాలను ఈ సంఘాలు అందజేస్తాయి. ఋణాలను వ్యక్తిగత హామి పైనగానీ, భూములు, ఆస్తులను సెక్యూరిటీగా ఉంచుకొనిగానీ, ఇతర సభ్యుల వ్యక్తిగత బాధ్యత పై గానీ ఇచ్చుట జరుగును. 1951-52 నాటికి మొత్తం గ్రామీణ పరపతిలో వీటి వాటా 3.1 శాతం మాత్రమేకాగా 2003-04 నాటికి అది దాదాపు 30 శాతానికి పైగా ఉన్నది. గ్రామస్థాయిలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలు పనిచేయగా, జిల్లాస్థాయిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహకార బ్యాంకులు పనిచేయుచున్నవి.

**(b) భూమి అభివృద్ధి బ్యాంకులు (Land Development Banks) :** ఇవి రైతులకు దీర్ఘకాలిక ఋణాలనిస్తాయి. రైతుల భూములను కుదువబెట్టుకొని వారికి దీర్ఘకాలిక పరపతిని అందిస్తాయి. భూమి అభివృద్ధి బ్యాంకులు తక్కువవడ్డీకి ఋణాలనిస్తాయి. ఈ బ్యాంకులు ఇచ్చే ఋణాల కాలవ్యవధి 15 నుండి 20 సం||రాల వరకు ఉండును. భూమి అభివృద్ధి కార్యకలాపాలైన గొట్టపు బావుల నిర్మాణం, భూములను అభివృద్ధిచేయుట, ఖరీదైన వ్యవసాయ యంత్రాల కొనుగోలు వంటి కార్యక్రమాలకు వ్యవసాయదారులు ఋణాలను పొందెదరు.

**2. వాణిజ్య బ్యాంకులు (Commercial Banks) :** 1969లో వాణిజ్య బ్యాంకుల జాతీయకరణ జరిగిన తర్వాత వీటి కార్యకలాపాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించుటయేగాకుండా వాటి ఋణ విధానంలో కూడా చెప్పుకోదగిన మార్పు వచ్చినది. 1969 నుండి వాణిజ్య బ్యాంకులు వ్యవసాయ రంగాన్ని

ప్రాధాన్యతా రంగంగా గుర్తించి ఋణాలను సమకూర్చుచున్నవి. గ్రామ దత్తత పథకము (Village Adoption Scheme) మరియు 'సేవా ప్రాంత పథకము' ద్వారా వాణిజ్య బ్యాంకులు రైతుల పరపతి అవసరాలను తీర్చుచున్నవి.

**3. ప్రభుత్వము - తక్కావి ఋణాలు (Government - Taccavi Loans) :** పైన పేర్కొన్న వివిధ సంస్థాగత మార్గాల ద్వారానేగాకుండా ప్రభుత్వం కూడా రైతులకు పరపతిని అందించుచున్నది. రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఋణాలను మూవీ ఋణాలందురు. కరువులు, వరదలు, తుఫానులు మొ॥న అత్యవసర పరిసితులలో ప్రభుత్వం ఈ విధమైన ఋణాలనిచ్చును. ఈ ఋణాలపై ప్రభుత్వం తం వడ్డీ రేటును వసూలు చేయును. అంతేగాకుండా ఈ ఋణాలను సులభ వాయిదాలలో తిరిగి చెల్లించవచ్చును.

**4. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (Regional Rural Banks) :** చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ చేతివృత్తుల వారు, వ్యవసాయ కార్మికులు, గ్రామ పాంతాలలోని చిన్న వ్యాపారుల పరపతి అవసరాలను తీర్చుటకు ప్రభుత్వం 1975 అక్టోబరు 2వ తేదీన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నెలకొల్పినది. ఇవి ఉత్పాదక కార్యకలాపాల కోసం ఋణాలనిస్తాయి. ఈ బ్యాంకులిచ్చే పరపతిలో అధిక మొత్తం వెనుకబడిన వర్గాలకు కేటాయించెదరు. 1975 నుండి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి కార్యకలాపాలకు సమయానుకూలంగా తగిన మొత్తంలో పరపతినందించుచూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి దోహదం చేస్తున్నాయి. రైతులు తమ పరపతి అవసరాలను సంస్థాగత పరపతి మార్గాల ద్వారానే తీర్చుకొనుట ఉత్తమము. వడ్డీ రేటు తక్కువగా నుండుటయేగాక సంస్థలు ఋణాలను తీర్చమని రైతులను వత్తిడి చేయుట ఉండదు. వివిధ కారణాల వలన రైతులు పంట నష్టం పొందినపుడు వడ్డీ మినహాయింపు వంటి సౌకర్యాలను పొందవచ్చును.

పైన వివరించిన సంస్థాగత పరపతి మార్గాలు వ్యవసాయదారులకు ప్రత్యక్షంగా పరపతి నందించుచుండగా రిజర్వుబ్యాంకు, జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు వంటి సంస్థలు పరోక్షంగా వ్యవసాయ రంగానికి ఋణాలను సమకూర్చుచూ వ్యవసాయము మరియు గ్రామీణ ప్రాంతాల ప్రగతికి దోహదం చేయుచున్నవి.

**ప్ర. 3. మార్కెటింగ్ వ్యయాలు మరియు మార్జిన్ల గురించి వివరింపుము.**

వినియోగదారులు చెల్లించు తుది ధరకు, వ్యవసాయదారులకు లభించు ధరకు మధ్య తేడా మార్కెటింగ్ మార్జిన్ అంటారు. ఇది వస్తువునుండి వస్తువునకు వంది. మార్కెటింగ్ మార్జిన్ నిర్ణయించుట వలన ప్రయోజనములు :

(1) వినియోగదారులు చెల్లించు ధరలో వ్యవసాయదారుని మార్కెటింగ్ సేవలు చేయు మధ్యవర్తుల భాగములు ఎంత అని నిరం మార్కెటింగ్ మార్జిన్ కనుగొనుట చాల ముఖ్యము.

(2) మార్కెటింగ్ మార్జిన్లో నున్న వివిధ అంశములు వినియోగం చెల్లించు ధరను ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకొనవచ్చు,

(3) వివిధ వస్తువులకు వివిధ సమయములలో మార్కెటింగ్ మారి అధ్యయనము వాటితో మార్పులను తెలుసుకొనుటకు ఉపకరిస్తుంది.

(4) మార్కెట్ మార్పులు కనీసము చేయుటకు ఉపకరిస్తాయి.

మార్కెటింగ్ మార్జిన్లను గురించిన అధ్యయనములు కొన్ని ప్రధాన అంశములను విదితం చేయుచున్నది.

(1) వ్యవసాయములో ఇతర పరిశ్రమలకన్నా పంపిణీ వ్యయములు ఎక్కువ.

(2) వినియోగదారులు చెల్లించుధరలో వ్యవసాయదారుల భాగము తక్కువ. మధ్యవర్తుల భాగము ఎక్కువ అని తెలియుచున్నది. అభివృద్ధి చెందుతున్న దేశములలో కూడా వ్యవసాయదారుని భాగము తక్కువగా నున్నది. దీనికి ప్రధాన కారణములు - (ఎ) వ్యవసాయ వస్తువుల మార్కెటింగ్ లో నున్న అధిక వ్యయములు, (బి) మార్కెటింగ్ వ్యవస్థ లోపములు.

**అధిక మార్కెటింగ్ వ్యయములకు కారణములు :**

(1).చిన్న వ్యవసాయదారుల నుండి సేకరణ సమస్యలు,

(2) రవాణా వ్యయములు ఎక్కువగా నుండుట, (3) వస్తు గ్రేడింగ్ మరియు నాణ్యత నిర్ణయించుటలో కష్టములు,

(4) క్రమబద్ధమయిన ఉత్పత్తి - సప్లయి లేకుండుట,

(5) ఋతు సంబంధమయిన మార్పులు,

(6) ఎక్కువ నష్ట భయములు.

**ప్ర. 4. వివిధ ఆహార మరియు వాణిజ్య పంటల మార్కెట్ నిర్మాణం గూర్చి తెలియచేయుము.**

*(లేదా) వివిధ ప్రధాన వ్యవసాయ వస్తువుల మార్కెటింగ్ నిర్మాణాన్ని వివరించుము.*

రైతునుండి అంతిమ వినియోగదారుడి వరకు చేరే వ్యవసాయక వస్తువులు అనేక మార్గాల ద్వారా ప్రయాణం చేయును. కానీ వ్యవసాయ వస్తువుల స్వభావమును బట్టి, రైతుల ఆర్థిక స్థితిగతులను బట్టి, ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను బట్టి పంపిణీ మార్గాలు మారిపోతూ ఉండును. భారతదేశంలో ఆయా వ్యవసాయక వస్తువుల పంపిణీ మార్గాలు ఈ క్రింద పేర్కొనబడినవి. -

**(A) భారతదేశంలో వరి / బియ్యం పంపిణీ మార్గాలు :**

1. వరి ఉత్పత్తిదారుడు - కమీషన్ ఏజంటు → బియ్యం మిల్లు యజమాని - టోకు వర్తకుడు - చిల్లర వర్తకుడు - వినియోగదారుడు.

2. వరి ఉత్పత్తిదారుడు - సంచార వర్తకుడు – బియ్యం మిల్లు యజమాని - టోకు వర్తకుడు - వినియోగదారుడు.

3. వరి ఉత్పత్తిదారుడు - బియ్యం మిల్లు యజమాని - టోకు వర్తకుడు - చిల్లర వర్తకుడు - వినియోగదారుడు.

4. వరి ఉత్పత్తిదారుడు - బియ్యం మిల్లు యజమాని - అంతిమ వినియోగదారుడు.

5. వరి ఉత్పత్తిదారుడు - ప్రామిక టోకు వర్తకుడు - మిల్లర్ - టోకు వర్తకుడు - అంతిమ వినియోగదారుడు.

6. వరి ఉత్పత్తిదారుడు - ప్రభుత్వం – మిల్లర్ - ప్రభుత్వ చౌక ధరల దుకాణం - వినియోగదారుడు

**(B) గోధుమ పంపిణీ మార్గం :**

1. ఉత్పత్తిదారుడు - వినియోగదారుడు.

2. ఉత్పత్తిదారుడు - గ్రామ దుకాణదారుడు - టోకు వర్తకుడు - వర్తకుడు - వినియోగదారుడు.

3. ఉత్పత్తిదారుడు - సంచార వర్తకుడు - టోకు వ్యాపారి - వర్తకుడు - వినియోగదారుడు.

4. ఉత్పత్తిదారుడు - ప్రాథమిక టోకు వ్యాపారి - ద్వితీయ టోకు వాలు - వినియోగదారుడు.

5. ఉత్పత్తిదారుడు - ప్రాథమిక టోకు వ్యాపారి - మిల్లర్ - చిలక వర్తకుడు - వినియోగదారుడు.

6. ఉత్పత్తిదారుడు - ప్రాథమిక టోకు వర్తకుడు - ప్రభుత్వ సేకరణ సంస - పిండి గిర్ని - చౌక ధరల దుకాణం - వినియోగదారుడు.

**(C) పత్తి తాలూకు పంపిణీ మార్గం :**

1. ఉత్పత్తిదారుడు - గ్రామ డీలర్ - టోకు వ్యాపారి - పత్తి గింజలు తీసే కార్ఖానా - వస్త్రం మిల్లు - వినియోగదారుడు.

2. ఉత్పత్తిదారుడు - సంచార వర్తకుడు - టోకు వ్యాపారి - కమీషన్ ఏజంట్ - ఎగుమతి సంస్థ.

3. ఉత్పత్తిదారుడు - సహకార విక్రయసంస్థ - ఎగుమతి దారుడు లేదా మిల్లు కొనుగోలుదారుడు లేదా వర్తకుడు.

4. ఉత్పత్తిదారుడు - ప్రభుత్వం - ఎగుమతి దారుడు - మిల్లు కొనుగోలు

**(D) మామిడి పండ్ల తాలూకు పంపిణీ మార్గం :**

1. ఉత్పత్తిదారుడు - పంటకోత కాంట్రాక్టరు - వినియోగదారుడు

2. ఉత్పత్తిదారుడు - గుత్తదార్లు - కమీషన్ ఏజంట్లు - వీధులు తిరిగి అమ్మే వర్తకులు - వినియోగదారులు

3. ఉత్పత్తిదారుడు - గుత్తదార్లు - కమీషన్ ఏజంట్లు - వినియోగదారులు

4. ఉత్పత్తిదారుడు - టోకు వర్తకులు - చిల్లర వర్తకులు - వినియోగదారులు.

5. ఉత్పత్తిదారుడు - (సహకార సంస్థలలో సభ్యుడు) - సహకార విక్రయ సంస్థ - వినియోగదారుడు.

**(E) కూరగాయల తాలూకు పంపిణీ మార్గాలు :**

1. కూరగాయల ఉత్పత్తిదారుడు - కమీషన్ ఏజంట్ / దళారీ - వినియోగదారుడు.

2. ఉత్పత్తిదారుడు - సంచార వర్తకుడు - టోకు వ్యాపారి - చిల్లర వర్తకుడు - వినియోగదారుడు.

3. ఉత్పత్తి దారుడు - సంచార వర్తకుడు/కమీషన్ ఏజంట్ - టోకు వర్తకుడు - చిల్లర వర్తకుడు - వినియోగదారుడు.

పైన వివరించిన విధంగా వివిధ రకాలైన వ్యవసాయ వస్తువులకు వివిధ రకాలైన పంపిణీ మార్గాలు ఉన్నవి. పంపిణీ మార్గాలు వ్యవసాయక పంట స్వభావాన్ని బట్టి మారిపోతూ ఉండును.

***ప్ర. 5. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను వివరింపుము.***

వ్యవసాయరంగ దిగుబడులు, రైతుల ఆదాయాలు, ఋతుపవనాల పరిమాణం, సకాల విస్తరణాంశాలపై ఆధారపడి ఉంటాయి. తగినంతగా నీటిపారుదల సౌకర్యాలు లేని ప్రాంతాలలో వ్యవసాయం వర్షాధారమవుతుంది. ఈ ప్రాంతాలలో రైతుల ఆదాయాలు స్థిరంగా ఉండక అనేక హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. కాబట్టి రైతులు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అనేక రకాల అనుబంధ వృత్తులపై ఆధారపడతారు. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు. - రైతులు వ్యవసాయ అనుబంధ పశుసంవర్థక వృత్తులైన పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం, పట్టు పురుగుల పెంపకంలాంటి వృత్తులను శ్రద్ధ చూపుతారు. నీటిపారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలోని రైతులు చేపలు, రొయ్యలు, పెంపకం లాంటి వృత్తులను చేపడతారు.

**1. పశుగణాభివృద్ధి :** పశుసంపద పెంపుదలకు అవసరమైన పశువైద్య సౌకర్యాల కల్పనకు ప్రయత్నాలు ముమ్మరంగా చేపట్టారు. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలోనే జిల్లా స్థాయిలో పశువైద్య శాలలు నెలకొల్పారు. అసలు 1948 లోనే అధిక పాలదిగుబడినిచ్చే మేలురకం ఆవులు, ఎద్దుల పెంపుదలకు విశాఖపట్నంలో ఒక పశుక్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రమాణీకరించిన, వెన్న శాతం తగ్గించిన పాల తయారీ విశాఖపట్నం పశుక్షేత్రంలో మొదలైంది. ఇక్కడ ముర్ర జాతి గేదెల పెంపకాన్ని చేపట్టి పాల కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**2. పాడి పరిశ్రమ :** పాడి పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రంలో రూ. 82.65 లక్షల వ్యయంలో కొత్తగా 8 పథకాలను అమలు చేశారు. ఈ పథకాల క్రింద ఆంధ్రప్రాంతాలలో రూ. 57.70 లక్షలు, తెలంగాణా ప్రాంతంలో రూ. 24.95 లక్షలు వ్యయం చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 78.18 లక్షలు సమకూర్చింది. ఈ పథకాల ద్వారా పట్టణ ప్రాంతాల ప్రజలకు పాల సరఫరా ఎక్కువ చేశారు. పాడి పరిశ్రమ సమాఖ్య సభ్యులు పాడి గేదెలను కొనడానికి ఋణాలు కూడా మంజూరు చేశారు. పాల సరఫరా పథకం క్రింద 5 మునిసిపాలిటి పట్టణాలలో పాల సరఫరా కేంద్రాలను, చాలా జిల్లా కేంద్రాలలో మధ్యరకం పాడి పరిశ్రమ కేంద్రాలను స్థాపించారు. వాటికి అవసరమైన భవనాలు, యంత్ర పరికరాలు, శీతలీకరణ పరికరాలు, నిల్వ సౌకర్యాలు పరిశుభ్రమైన పాల సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేశారు.

**3. కోళ్ళ పరిశ్రమ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళ పెంపకం పరిశ్రమలను ఆదాయాన్ని సమకూర్చే వృత్తిగా చాలా ఆలస్యంగా గుర్తించారు. 2వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కోళ్ళ పెంపకం లాభసాటి ఉప పరిశ్రమగా చేపట్టాలని ప్రయత్నించారు. కోళ్ళ ద్వారా మిశ్రమ తయారికీ 11 కేంద్రాలను స్థాపించి DPAP నిధులు సమకూర్చారు. ఈ కేంద్రాలు 15 టన్నులు కోళ్ళదాణా మిశ్రమాన్ని తయారుచేయడానికి అవసరమైన

యంత్ర పరికరాల వంటి అవస్థాపన సౌకర్యాలు కల్పించారు. గ్రామీణ వాణిజ్య కోళ్ళ పరిశ్రమ కేంద్రాల ద్వారా అమ్మకాలు ఉధృతం చేశారు. రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో 30 పెద్ద పరిమాణం గల ప్రాంతీయ చికిస్, డ్రెస్సింగ్ సెంటరను రూ. 1050 లక్షల వ్యయంతో నెలకొల్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో “రూరల్ బ్యాంక్ యార్డు పౌల్ట్రీ డెవలప్మెంట్ ప్రోగ్రాం" పథకం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 35లు లక్షలు కేటాయించింది.

**4.చేపల పరిశ్రమ :** వ్యవసాయ కూలీలు, వ్యవసాయేతర పనివారితో పాటు అనేక ఇతర పనివారు కూడా చేపల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. సగటు మానవునికి అవసరమైన మాంసకృత్తులు చేపల నుంచి సులభంగానూ, చౌకగాను లభిస్తాయి. 2వ ప్రపంచ యుద్ధకాలంలో విపరీతమైన ఆహార కొరత ఏర్పడింది. అందువల్ల అన్ని రకాల ఆహార పదార్థాలను ఉపయోగించడానికి ప్రయత్నాలు జరిగాయి. "అధిక ఆహార ఉత్పత్తి" లక్ష్యంగా మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తి పథకాన్ని చేపట్టింది. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చెరువులు, కుంటలు, బావులు కింద దాదాపు 4 లక్షల ఎకరాలలో చేపల పెంపకం జరిగిందని అంచనా వేశారు.

రాష్ట్రంలో చేపల, రొయ్యల ఉత్పత్తి క్రమంగా పెరుగుదల 2005-06లో 8.14 లక్షల టన్నుల నుంచి 2014-15 నాటికి 19,78 లక్షల టన్నులకు చేరుకుంది. అంటే సగటున సం||రానికి 9.92% వృద్ధి చెందింది. ముఖ్యంగా కోల్కత్తా ఈశాన్య రాష్ట్రాల మార్కెట్ చేపలకు అధిక డిమాండ్ కల్పిస్తున్నాయి. దేశంలో మరొక ఎగుమతుల మొత్తం 4.20% ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే వస్తున్నాయి. అంటే మన రాష్ట్రం మరొక ఎగుమతుల ద్వారా రూ. 14,000/-; ఆదాయాన్ని సమకూర్చుతుంది.

## SHORT ANSWER QUESTIONS

**ప్ర. 1. వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధిని ప్రభావితం చేయు కారకాలను వివరించండి.**

సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించుచున్నందున వినియోగదారులు వారికి కావలసిన అనేక రకాల వ్యవసాయక వస్తువులను కొనుగోలు చేయక తప్పదు. అయితే అటు ఉత్పత్తిదారుల, అటు వినియోగదారుల ప్రయోజనాల బాధ్యత వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థపై ఆధారపడి ఉండును. ఈ కారణంగా మార్కెట్లను అభివృద్ధి పర్చాలనే భావన మొదలైనది. మార్కెట్ల అభివృద్ధి సహజంగా వ్యవసాయ ఉత్పత్తి మార్కెటింగ్ ఉండవచ్చును లేదా ప్రేరితంగానైనా ఉండవచ్చును. మార్కెట్ అభివృద్ధి గుణాత్మకంగాను, పరిమాణాత్మకంగాను ఉండును. భారతదేశంలో మార్కెట్ల అభివృద్ధిని ప్రభావితం చేసే కారకాలు ఈ క్రింద వివరించబడినవి. అవి :

**(1) డిమాండ్ స్వభావం :** కొన్ని కాలాలలోనే డిమాండ్ ఉండే వస్తువులు గల మార్కెట్ కంటే అన్ని కాలాలలోనూ డిమాండ్ ఉండే వస్తువుల మార్కెట్లు వేగంగా అభివృద్ధి చెందుతాయి.

**(2) ఉత్పత్తుల స్వభావము :** నశ్వర వస్తువులతో పోల్చినపుడు మన్నిక గల వస్తువులకు సంబంధించిన మార్కెట్లు బాగా వేగంగా అభివృద్ధి చెందుతాయి.

**(3) రవాణా, వార్తా సౌకర్యాలు అభివృద్ధి :** దేశంలో ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య రహదారులు, రైల్వేలు, విమాన సౌకర్యాలు, తంతి, తపాలా సౌకర్యాలు లభ్యతలో ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు ఎక్కువగా నున్నచో మార్కెట్ల అభివృద్ధిలో గూడా సహజంగానే సాపేకంగా వ్యత్యాసాలుంటాయి.

**(4) సప్లయి, డిమాండ్ పరిమాణం :** ఎక్కువ ఉత్పత్తి జరిగే లేదా వినియోగించే ప్రాంతాలలోని మార్కెట్ల మిగతా ప్రాంతాల కంటే త్వరగా అభివృద్ధి చెందును.

**(5) ప్రభుత్వ విధానాలు :** మార్కెట్ల అభివృద్ధి రేటును ప్రభుత్వ విధానాలు గూడా నిర్ణయించును. ఏ దేశాలలో నైతికంగాను, ప్రభుత్వం పరంగాను మార్కెట్ అభివృద్ధికి మద్దతు లభించునో ఆ దేశాల మార్కెట్లు మిగిలిన దేశాల మార్కెట్ల కంటే త్వరితంగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది.

**(6) బ్యాంకింగ్ సౌకర్యాల అభివృద్ధి :** ఏ ప్రాంతంలో బ్యాంకింగ్ మౌళిక సదుపాయాలు బాగా అభివృద్ధి చెంది ఉండునో ఆ ప్రాంతాలలో మార్కెట్లు త్వరితంగా అభివృద్ధి చెందును.

**(7) శాంతి, భద్రతలు:** ఏదేశాలలోనైతే రాజకీయ, సామాజిక అలజడులు తక్కువగానుండునో ఆయా ప్రాంతాల మార్కెట్లు అభివృద్ధి వేగంగా జరుగును. వ్యాపారం సాఫీగా జరుగుటకు రాజకీయ సుస్థిరత ఎంతో అవసరము. ఇది మార్కెట్ల అభివృద్ధికి, విస్తరణకు దారితీయును.

**ప్ర.2. ప్రధాన ఆహార పంటలు.**

భారతదేశంలో సుమారుగా 70% మంది జనాభా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇది మనుష్యుల మరియు జంతువుల కనీస అవసరాలను తీరుస్తుంది. చాలా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ఇది ముడిపదార్థాలను సమకూర్చుతుంది. మన దేశంలో సాదా ప్రాంతాల్లో సారవంతమైన నేల, దీర్ఘకాలంగా పెరుగుతున్న ఋతువులు మరియు వాతావరణ పరిస్థితుల్లో విస్తృత వైవిధ్యం ఉన్నది. అందువల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినూత్నంగా వీటి ఉత్పత్తులను పెంచుతున్నారు. ఆహార మరియు వాణిజ్య పంటల ఉత్పత్తులను పెంచడానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు.ఆహార పంటలు తృణధాన్యాలు మరియు పప్పులను కలిగి ఉంటాయి.

తృణధాన్యాలు బియ్యం, గోధుమ, మొక్కజొన్న, జొన్నలు, సజ్జలు మొదలైనవి కలిగి ఉంటాయి. పప్పుధాన్యాలు అయిన కందులు, పెసరపప్పు, శనగపప్పు మొదలైనవి ప్రధాన ఆహార పంటలు ప్రధానంగా భారతదేశంలో పండేవి. మనదేశంలో అధిక శాతం మంది జనాభా ప్రధానమైన ఆహార పంటలు పండిస్తున్నారు. బియ్యం ఉత్పత్తిలో మన దేశం రెండవ స్థానంలో ఉంది. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మరియు రాజస్థాన్ ప్రాంతాల వంటి తక్కువ వర్షపాతం గల ప్రాంతాల్లో బియ్యం వృద్ధి చెందడానికి వీలవుతుంది. దేశం యొక్క ఉత్తర మరియు ఉత్తర పశ్చిమ భాగంలో గోధుమ పంట రెండవ ప్రధాన ఆహార పంటగా చెప్పవచ్చు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్ మరియు మధ్యప్రదేశ్ లోని కొన్ని ప్రదేశాలలో గోధుమ ఉత్పత్తులు ప్రధానంగా పండుతాయి.

జొన్న, రాగులు మరియు సజ్జలు భారతదేశంలో పెరిగే పంటలో ముఖ్యమైనవి. జొన్నలు మూడవ ప్రధాన ఆహార పంటలుగా చెప్పవచ్చు. మహారాష్ట్ర అతి పెద్ద జొన్నలు ఉత్పత్తులు చేసే రాష్ట్రం. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ లో కూడా వీటిని పండిస్తారు. ప్రధాన మొక్కజొన్న ఉత్పత్తి రాష్ట్రాలు కర్నాటక, ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్ర రాష్ట్రం మరియు మధ్యప్రదేశ్. పప్పుల వినియోగంలో భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఉత్పత్తిదారి. ప్రధాన పప్పుల ఉత్పత్తులను చేయు రాష్ట్రాలు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర మరియు కర్నాటక, ఆహార పంటలైన వరి, గోధుమ, చిరుధాన్యాలు, పప్పుధానాలు కింద ఉన్న భూమి విస్తీర్ణం 2002-03లో 47.91 లక్షల హెక్టార్ల నుంచి 2014-15లో 52.02 లక్షల హెక్టార్లకు చేరుకుంది. 2002-2008 సంవత్సరాలలో క్రమంగా పెరిగిన ఆహార పంటల కింది విస్తీర్ణం ఆ తర్వాత అనేక మార్పులు చెందాయి. ఆహార పంటల మొత్తం ఉత్పత్తి సగటున సంవత్సరానికి 2.30 లక్షల టన్నులు పెరిగింది. ఎగుమతులలో కూడా ఆహార పంటలు ప్రధాన పాత్ర వహిస్తాయి.

## ప్ర. 3. ప్రధాన వాణిజ్య పంటలు.

భారతదేశంలో దాదాపు అన్నిరకాల పంటలు పండుతాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి మరియు గుజరాత్ పశ్చిమ తీరం నుంచి ఉత్తర తూర్పు రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్ వరకు వందల రకాల పంటలు పండుతాయి. ఆహార మరియు వాణిజ్య పంటలుగా వీటిని విభజింపవచ్చు. మనదేశంలో ప్రధాన వాణిజ్య పంటలు చెరకు, పొగాకు, జనపనార, పత్తి మొదలైనవి. మనం స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి ముఖ్యమైన వర్షాధార పంటలు వాటి ఉత్పత్తి సామర్థ్యాలను పరిశీలించినప్పుడు వివిధ దశలు కనిపిస్తాయి. వాణిజ్యపంటలైనటువంటి నూనెగింజలు ఉత్పత్తి గత

యాభై సంవత్సరాలలో రెట్టింపు అయింది. ఈ పంటల భూమి పెరుగుదల శాతం, ఆహార పంటల కంటే ఎక్కువగా ఉంది. ఆహార, ఆహారేతర మొత్తం పంటల విస్తీర్ణం 2002-03 లో 73.22 లక్షల హెక్టార్ల నుంచి క్రమంగా పెరిగి 2007-08 నాటికి 85. 47 లక్షల హెక్టార్లకు పెరిగింది. వాణిజ్య పంటల కింది భూమి విస్తీర్ణంలో మార్పులే దీనికి కారణం. పత్తి ఒక ప్రధాన వాణిజ్య పంట మనదేశంలో. ఇది ఒక వెచ్చని మరియు సమతుల్య వాతావరణంలో పెరుగుతుంది. భారతదేశంలో పత్తి ఎక్కువగా పెరిగే ప్రాంతాలు గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, బీహార్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక మరియు తమిళనాడు. జనపనార ఉత్పత్తి చేసే దేశాలలో ప్రపంచంలోనే మనదేశం ఒక్కటి.. ఇది గంగా బ్రహ్మపుత్ర డెల్టాలో విస్తృతంగా పెరుగుతుంది. మనదేశంలో జనపనారను ఉత్పత్తి చేసే రాష్ట్రాలు వెస్ట్ బెంగాల్, అస్సామ్, బీహార్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ , మరియు మెగాలయా. ఇది వేడి మరియు తేమ వాతావరణంలో పెరుగుతుంది. మరియు ఒక క్లేమ్ మరియు శాండీనేల అవసరం. జనపనారా భారతదేశం యొక్క అతి పెద్ద ఎగుమతి.

టీ ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలోనే మనదేశం రెండవ స్థానంలో ఉంది. ఇవి ఎక్కువగా కొండ ప్రాంతాలలో పండుతాయి. పచ్చిమ బెంగాల్, ఉత్తర-తూర్పు భారతదేశంలో మరియు దక్షిణ భారతదేశంలో ఎక్కువగా టీ పంటలు పండుతాయి. కాఫీ కూడా ఒక ప్రధాన వాణిజ్య పంట. ఇవి కర్నాటక, తమిళనాడు మరియు కేరళలో పండుతాయి. మనదేశంలో నూనెగింజలు మరొక ప్రధాన వాణిజ్య పంటలు. ఇవి ప్రధానంగా, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో పండుతాయి. ఎక్కువ శాతం నూనెగింజలు ఇతర దేశాలకు ఎగుమతి అవుతుంటాయి. నూనె గింజల కింది విస్తీర్ణం 2010-15 మధ్య 4.59 లక్షల హెక్టార్లు తగ్గింది. అంటే సగటున సంవత్సరానికి 0.92 లక్షల హెక్టార్లు తగ్గింది. అయితే నూనె గింజల ఉత్పత్తి 2010-15 మధ్యకాలంలో చాలా మార్పు చెందినా తగినట్లుగానే తెలుస్తుంది. భారతదేశపు వ్యవసాయరంగం అంతర్జాతీయ వర్తకంలో ప్రధాన పాత్ర వహించుచున్నది. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులైన కాఫీ, టీ, నూనెగింజలు, పొగాకు, సుగంధ ద్రవ్యాలు మొదలగునవి ప్రధాన ఎగుమతులుగా చెప్పవచ్చును.

ప్ర. 4. వ్యవసాయాభివృద్ధికి, కోళ్ళ పరిశ్రమకు సంబంధాలను వివరింపుము.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళ పెంపక పరిశ్రమ ఆదాయాన్ని సమకూర్చే వృత్తిగా చాలా ఆలస్యంగా గుర్తించారు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కోళ్ళ పెంపకం లాభసాటి ఉప పరిశ్రమగా చేపట్టాలని ప్రయత్నించారు. దేశీయ కోళ్ళ సంవత్సరానికి సగటున ఒక్కొక్కటి 50 గుడ్లను ఉత్పత్తి చేయగా, విదేశాలలోని కోళ్ళు సగటున సంవత్సరానికి ఒక్కొక్కటీ 120 గుడ్లను ఇస్తుందని తెలుసుకోని కోళ్ళ

పెంపకానికి తగిన ప్రాధాన్యత ఇచ్చారు. అయితే తరుచూ కోళ్ళు ప్రాణాంతక వ్యాధులకు గురై పెంపకదార్లకు చాలా నష్టాన్ని కలిగించేవి. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం రోగనిరోధక వ్యాక్సీన్ ప్రయోగశాలను గుంటూరులో నెలకొల్పి, పరిశోధనలను ప్రోత్సహించారు. కోళ్ళ పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలకు నిధులు కేటాయించేది. గ్రామీణాభివృద్ధి విస్తరణ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం అనేక రాష్ట్ర ప్రభుత్వ కోళ్ళ పెంపక క్షేత్రాలకు మేలుజాతి కోళ్ళను సరఫరా చేసింది.

కోళ్ళ ద్వారా మిశ్రమ తయారీకి 11 కేంద్రాలను స్థాపించి, DPAP నిధులు సమకూర్చారు. ఈ కేంద్రాలు 15 టన్నుల కోళ్ళ దాణా మిశ్రమాన్ని తయారు చేయడానికి అవసరమైన యంత్ర పరికరాల వంటి అవస్థాపన సౌకర్యాలు కల్పించారు.

గ్రామీణ వాణిజ్య కోళ్ళ పరిశ్రమ కేంద్రాల ద్వారా అమ్మకాలను ఉధృతం చేశారు. రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో మూడు పెద్ద పరిమాణం గల ప్రాంతీయ చికెన్, డ్రస్సింగ్స్ సెంటర్లను రూ. 1050 లక్షల వ్యయాలతో నెలకొల్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో "రూరల్ బ్యాంక్ యార్డ్ పౌల్త్ డెవలప్మెంట్ ప్రోగ్రాం" పథకం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 355 లక్షలు కేటాయించింది. ఈ ప్రాజెక్టు క్రింద పేదరిక రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు తలసరిగా రూ.750 ప్రయోజనం కల్పించబడింది. అంతేకాకుండా ప్రతి కోడికి రూ 30/- సబ్సిడీ కూడా కల్పించబడింది. ప్రధాన మంత్రి పథకం క్రింద కోళ్ళ పరిశ్రమ ప్రోగ్రాం ద్వారా రూ. 104 లక్షలు క్షామ పీడిత 16 జిల్లాలలో 2010-11 సంవత్సరానికి కూడా కేటాయించారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్క కోళ్ళ పరిశ్రమ యూనిట్ మొత్తం ఖర్చు రూ. 13,000. ఇందులో సగం సబ్సిడీ ద్వారా కూడా | కల్పించబడుతోంది. 2013-14 సంవత్సరంలో 1272.36 కోట్లుగా ఉన్న కోడిగుడ్ల | ఉత్పత్తి 2014-15 నాటికి 1309.58 కోట్లకు చేరింది. అంటే 2.77 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది.

***